ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755

పోలీసుల అదుపులో

డాయ్ యాప్ నిందితుడు!

- కొందరు అడ్మిన్లు కూడా..
- రహస్య ప్రదేశంలో విచారణ



పలమనేరు పోలీసుస్టేషన్‌కు భారీ సంఖ్యలో చేరుకున్న బాధితులు

పలమనేరు ప్రాంతంలో వేలాది మందిని డాయ్ యాప్ ద్వారా మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలమనేరు మెప్మా కార్యాలయ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి రాజేష్‌తో పాటు మరికొందరు అడ్మిన్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారిని రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. - పలమనేరు



మెప్మా కార్యాలయం నుంచి పీడీ తులసితో ఫోన్‌లో మాట్లాడుతున్న బాధితురాలు



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ఎమ్మెల్యేను ఆశ్రయించిన బాధితులు

పలమనేరులో శనివారం రాత్రి డాయ్ యాప్ బాధితులు ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మెప్మా పీడీతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుల వెంట స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు.

క్యూ కడుతున్న బాధితులు

పలమనేరు మెప్మా కార్యాలయం, పోలీసుస్టేషన్ల వద్దకు బాధితులు క్యూ కడుతున్నారు. శనివారం కూడా పలువురు బాధితులు మెప్మా అధికారులకు ఫిర్యాదు చేయడమేగాక జిల్లా పీడీ తులసితో ఫోన్‌లో తమ గోడు వెళ్లగక్కడం కనిపించింది. ఆర్పీల ప్రోద్బలంతోనే డాయ్ యాప్‌లో పెట్టుబడి పెట్టి అప్పుల పాలయ్యామని కన్నీటి పర్యంతమయ్యారు. పలమనేరుకు చెందిన రాజేశ్వరి అనే బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు 163-2024 కింద కేసు నమోదు చేశారు. 318(4) బీఎన్ఎస్, 66(డి) ఐటీ సెక్షన్లతో కేసు నమోదు చేశారు.

విచారణ కమిటీ నియామకం : కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్ : డాయ్ యాప్ ఘటనపై విచారణ కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మెప్మా పీడీ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ తరపున డిప్యూటీ తహసీల్దార్, పోలీసు శాఖ తరపున పలమనేరు సీఐలతో విచారణ కమిటీ ఏర్పాటైంది. ఈనెల 29, 30 తేదీల్లో పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి కమిటీ సభ్యులకు బాధితులు ఫిర్యాదులు అందజేయాలని కలెక్టర్ కోరారు.

బాధితులకు న్యాయం చేయాలి


డాయ్ యాప్ బాధితులకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిరిధరగుప్తా డిమాండు చేశారు. శనివారం పలమనేరు పోలీసుస్టేషన్ వద్ద ఆయన బాధితులతో మాట్లాడారు. పేదరికంలో ఉన్న మహిళలను ఆశపెట్టి మోసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

టీడీపీ సీనియర్ నేత గంధమనేని రమేష్ కన్నుమూత



గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ (ఫైల్ ఫొటో)

నింద్ర/తిరుపతి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ (77) కన్నుమూశారు. స్వగ్రామమైన పిచ్చాటూరు మండలం ఒరూరుపేటలోని తన నివాసంలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో మృతి చెందారు. గత మార్చిలో గుండెపోటుకు గురై కోలుకున్నప్పటికీ వయోభారానికి తోడు అనారోగ్యంతో ఇంటిపట్టునే విశ్రాంతి తీసుకుంటూ శనివారం మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిచ్చాటూరు మండలం పాత శివగిరి గ్రామానికి చెందిన వీరి కుటుంబం తొలి నుంచీ రాజకీయాల్లో కొనసాగుతోంది. తండ్రి సుబ్బానాయుడు, తమ్ముడు శరత్‌చంద్రప్రసాద్ సర్పంచులుగా పనిచేయగా ఆయన చిన్నాన్న, సీపీఐ నాయకుడు శివయ్య గతంలో పుత్తూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. ఇక రమేష్ చంద్రప్రసాద్ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. స్వగ్రామం నింద్ర మండలంలో ఉన్నప్పటికీ పిచ్చాటూరు రాజకీయాల్లో 1980వ దశకంలో అరుణ అతిథిగృహం కేంద్రంగా రాజకీయ చతురత చాటుకుని చక్రం తిప్పారు. ఎన్టీ రామారావుకు ప్రియ శిష్యుడిగా, చంద్రబాబుకు ఆప్తుడిగా ఉంటూ జిల్లా రాజకీయాల్లో రాణించారు. జిల్లా తెలుగుదేశం పార్టీలో 1990, 2000 దశకాల్లో రమేష్ చంద్ర ప్రసాద్ క్రియాశీలకంగా పనిచేశారు. పార్టీ అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలగిన ఆయన పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే రెండు పర్యాయాలు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. రాజకీయాల్లో వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారు. జిల్లావ్యాప్తంగా విస్తృత పరిచయాలున్న ఆయన నేతలకు, కార్యకర్తలకు అందుబాటులో వుంటూ అందరికీ తలలో నాలుకలా వ్యవహరించారు. రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ ఛైర్మన్‌గా, రేణిగుంట మండలంలోని గాజులమండ్యంలో ఉన్న ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్‌గా పనిచేశారు. ఆయన తమ్ముడు హరీష్ చంద్ర ప్రసాద్ డీసీసీబీ ఛైర్మన్‌గా పనిచేశారు. కాగా రమేష్ చంద్రప్రసాద్ అంత్యక్రియలు ప్రస్తుతం వీరి కుటుంబం స్థిరపడిన ఒరూరుపేటలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు. ప్రజలతో నిత్య సంబంధాలు కలిగివుండే రమేష్ చంద్రప్రసాద్ మృతి బాధాకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఆయన మృతి టీడీపీకి తీరని లోటని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అభిప్రాయపడ్డారు. ఆయన మృతి పట్ల నింద్ర మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ప్రముఖ రచయిత కోట పురుషోత్తం తదితరులు సంతాపం ప్రకటించారు.



ఇద్దరు ఎంపీడీవోలకు షోకాజ్ నోటీసులు

- ఏవో సస్పెన్షన్
- జడ్పీ సీఈవో ఉత్తర్వులు

చిత్తూరు రూరల్, జూలై 27: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఎంపీడీవోలకు జడ్పీ సీఈవో గ్లోరియా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన మరో ఏవోను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జీడీనెల్లూరు, గంగవరం ఎంపీడీవోలు భాస్కర్, మధుసూదన్‌రెడ్డి సెలవు పెట్టకుండా సొంత పనుల నిమిత్తం బయటకు వెళుతున్నారని, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. విచారణలో వాస్తవమేనని తేలడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే జీడీ నెల్లూరు ఎంపీడీవో కార్యాలయ ఏవో సుధాకర్ విధులను అతిక్రమించి గ్రామ సచివాలయాల తనిఖీలు నిర్వహిస్తూ ఉద్యోగులకు నోటీసులు జారీ చేస్తున్నారని, మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీర్మానించకనే నిధులు వినియోగించారని ఎంపీపీ అనిత జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులుకు, సీఈవోకు ఫిర్యాదు చేశారు. విచారణలో నిజమేనని తేలడంతో అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు జడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

తహసీల్దార్లు రిలీవయ్యారు..

చిత్తూరు కలెక్టరేట్, జూలై 27: ఎన్నికల సమయంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన తహసీల్దార్లు శనివారం రిలీవయ్యారు. ఆయా మండలాల డిప్యూటీ తహసీల్దార్లకు అదనపు బాధ్యతలు అందించి రిలీవ్ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి ఒకటిన అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి చిత్తూరు జిల్లాకు 31 మంది తహసీల్దార్లను సీసీఎల్ఏ నియమించింది. వారిలో ఇద్దరు మినహా మిగిలిన 29మంది విధుల్లో కొనసాగారు. వారం క్రితమే రిలీవ్ కావాల్సి ఉండగా మదనపల్లెలో రెవిన్యూ ఫైళ్ల దగ్ధం నేపథ్యంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ బ్రేక్ వేశారు.మండలాల వారీగా 2019 నుంచి ఐదేళ్ల కాలంలో వ్యవసాయ,ఇనాం, ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, కన్వర్షన్ చేసిన వివరాలు సేకరించాలని ఆదేశించడంతో వారు ఇక్కడే కొనసాగి, నివేదికలు అందించారు. దీంతో శనివారం రిలీవ్ చేశారు.

నేడు, రేపు తిరుత్తణికి ప్రత్యేక బస్సులు

చిత్తూరు రూరల్, జూలై 27: తమిళనాడులోని తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆది, సోమవారాల్లో చిత్తూరు నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు 2డిపో మేనేజర్ రూపశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక గ్రామంలో 50 అంతకన్నా ఎక్కువ మంది భక్తులు ఉంటే బస్సు పంపే సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కావాలనుకున్న భక్తులు 7382878629ను సంప్రదించాలని కోరారు.

టీడీపీ నేత కారు కాల్చిన ఘటనలో నిందితుల అరెస్ట్

పుంగనూరు, జూలై27: పుంగనూరులో టీడీపీ మైనార్టీ నేత నదీం కారును కాల్చిన ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేరులతో మాట్లాడుతూ గత సోమవారం పట్టణంలోని ఎన్ఎస్‌పేటకు చెందిన నదీం కారును అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాల్చినట్లు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన విషయం విదితమే. అదే ప్రాంతానికి చెందిన సుహేల్‌బాషా, షేక్ మున్నాలను అదుపులోకి తీసుకుని విచారించగా మద్యం మత్తులో నిప్పుపెట్టినట్లు అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. వారిని అరెస్ట్ చేసి, కోర్టుకు పంపినట్లు చెప్పారు.







వైసీపీలో కలకలం

బెంగళూరు విమానాశ్రయంలో మోహిత్‌రెడ్డి అరెస్టు

- పనిచేయని చెవిరెడ్డి మంత్రాంగం... పలుకుబడి
- నేడు తిరుపతిలో కోర్టుకు హాజరుపరిచే అవకాశం

తిరుపతి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): దుబాయ్ విమాన మెక్కేందుకు ప్రయత్నిస్తూ తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శనివారం రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్టు కావడం చంద్రగిరి నియోజకవర్గ వైసీపీలో కలకలం రేపింది. అతనితో పాటు దుబాయ్ వెళ్ళేందుకు బయల్దేరిన తండ్రి చెవిరెడ్డి భాస్కర రెడ్డి, తమ్ముడు హర్షిత్ రెడ్డి ఈ ఘటనతో ప్రయాణం విరమించుకున్నారు. మోహిత్‌ను ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకున్న సమయంలో వారితో వాదనకు దిగిన చెవిరెడ్డిని కూడా విమానాశ్రయ అధికారులు నిర్బంధించారు. తండ్రీ కొడుకులు ముగ్గురూ దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నించారన్న ప్రచారం


బెంగళూరు విమానాశ్రయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి

మొదలైంది. ఈ ఘటనల నేపథ్యంలో చంద్రగిరి వైసీపీ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో చంద్రగిరి నుంచీ టీడీపీ అభ్యర్థిగా పులివర్తి నాని, వైసీపీ అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పోటీ పడిన సంగతి తెలిసిందే. పోలింగ్ రోజు రెండు మూడు గ్రామాల్లో జరిగిన ఘర్షణల నేపథ్యంలో పోలింగ్ మరునాడు కౌంటింగు కేంద్రమైన తిరుపతి మహిళా వర్సిటీ ఎదుట టీడీపీ అభ్యర్థి పులివర్తి నానీపై హత్యాయత్నం జరిగింది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి అనుచరులు జరిపిన ఈ భయానక దాడిలో నానీ తృటిలో తప్పించుకున్నారు. ఈ ఘటన చంద్రగిరి నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. ప్రతీకార దాడుల్లో పలువురు గాయపడగా, కొన్ని వాహనాలు సైతం ధ్వంసమయ్యాయి. నానీ గన్‌మెన్ జరిపిన కాల్పుల్లో కూడా ఇద్దరు గాయపడ్డారు. పోలింగ్ మరుసటి రోజు ఈవీఎంలు భద్రపరిచిన మహిళా వర్సిటీ ప్రాంగణంలోనే ప్రధాన రాజకీయ పార్టీ అయిన టీడీపీ అభ్యర్థిపై హత్యాయత్నం జరగడాన్ని ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. దీనిపై విచారణకు ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసింది. ఈ కేసులో ఇప్పటికే 37మంది అరెస్టు అయి రిమాండులో వున్నారు. వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రోద్బలంతోనే హత్యాయత్నం జరిగిందంటూ కేసులో అతన్ని కూడా నిందితుడిగా చేర్చారు. తనను అరెస్టు చేస్తారనే ఉద్దేశంతో మోహిత్ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు మరికొంత గడువు కావాలని ప్రాసిక్యూషన్ కోరడంతో వాయిదా వేస్తూ వచ్చింది. తదుపరి విచారణ ఈనెల 29న సోమవారం జరగాల్సి వుంది. అయితే ఈలోపు మోహిత్‌రెడ్డి బెంగళూరు నుంచీ దుబాయ్ వెళ్ళే ప్రయత్నంలో విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులకు పట్టుబడ్డారు. వారు అదుపులోకి తీసుకుని తిరుపతి పోలీసులకు సమాచారమిచ్చారు.అరెస్టు చేసేందుకు తిరుపతి పోలీసులు హుటాహుటిన బెంగళూరు బయల్దేరి వెళ్ళారు. ఆదివారం వేకువజామున మోహిత్‌ను తిరుపతి తీసుకొచ్చి అరెస్టు చూపించే అవకాశముంది.దీంతో హైకోర్టులో మోహిత్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ఇపుడు నిరర్థకమైనట్టుగా భావించాల్సివుంది. హైకోర్టులో కొత్తగా బెయిల్ పిటిషన్ మళ్ళీ వేయాల్సి వుంటుంది.



తండ్రీ కొడుకులు పారిపోయే ప్రయత్నం చేశారంటూ ప్రచారం

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఆయన కుమారులు మోహిత్, హర్షిత్ దుబాయ్ వెళ్ళే క్రమంలో మోహిత్ పట్టుబడడంతో ఈ ముగ్గురూ దుబాయ్ పారిపోయే ప్రయత్నం చేశారన్న ప్రచారం మొదలైంది. వాస్తవానికి పులివర్తి నానీ తనపై జరిగిన హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఆయన తనయులు , తమ్ముడు రఘునాథ రెడ్డి తదితరుల పాత్ర వుందని, వారిని నిందితులుగా కేసులో చేర్చాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతానికి మోహిత్‌రెడ్డిని నిందితుడిగా కేసులో చేర్చిన పోలీసులు తర్వాతి దశలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన సోదరుడు రఘునాథరెడ్డి, కుమారుడు హర్షిత్‌రెడ్డి పేర్లు కూడా కేసులో చేర్చే అవకాశాలు లేకపోలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో కక్ష సాధింపు చర్యలు, వేధింపులు వుంటాయని, ఈ కేసులో అరెస్టు కూడా చేయచ్చనే అంచనాతో తండ్రీ కొడుకులు ముగ్గురూ దుబాయ్ వెళ్ళిపోయే ప్రయత్నం చేశారనే ప్రచారం జరుగుతోంది.ఇది నిజమైనా కాకపోయినా ఈ తరహా ప్రచారం జరుగుతుండడంతో చంద్రగిరి వైసీపీ శ్రేణులు ఆందోళనలో పడ్డాయి.స్నేహితుడి పెళ్ళి వుంటే మోహిత్ ఒక్కరే బయల్దేరి ఆ క్రమంలో అరెస్టయినా సమాధానం చెప్పుకునే పరిస్థితి వుండేదని, అలా కాకుండా తండ్రీ కొడుకులు ముగ్గురూ దుబాయ్ బయల్దేరడం ఈ ప్రచారానికి ఊతమిస్తోందని సొంత పార్టీ వర్గాలు వాపోతున్నాయి. అన్ని స్థాయుల్లో పలుకుబడి, మంత్రాంగం చేయగలిగిన శక్తిసామర్థ్యాలున్న చెవిరెడ్డి తనయుడి అరెస్టును అడ్డుకోలేకపోవడం కూడా శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసినట్టవుతోంది. ఉన్నత న్యాయస్థానాల నుంచీ రక్షణ పొందలేకపోవడం కూడా కార్యకర్తల స్థైర్యం సడలేందుకు కారణమవుతోంది. చెవిరెడ్డి, ఆయన కుటుంబం స్థాయిలోనే ఇలా వుంటే తమ పరిస్థితి ఏమిటన్న ఆలోచన వారిలో ఆందోళన రేకెత్తిస్తోంది. కాగా విదేశాల్లో చదివిన తన కొడుకును వీధి పోరాటాలకు సిద్ధం చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి శనివారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తన కొడుకు వయసు 25 ఏళ్ళని, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి ప్రజా జీవితంలోకి వచ్చాడని పేర్కొన్నారు. అలాంటి వాడిని అక్రమ కేసులో అరెస్టు చేయించారని, వీధి పోరాటాలకు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనికి చంద్రబాబుకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు.ప్రజల పక్షాన ఏ స్థాయి పోరాటానికైనా తాము సిద్ధంగా వున్నామని ప్రకటించారు.

కార్మికులకు పథకాలు వర్తించేలా చర్యలు

● కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, జూలై 27: పరిసరాల శుభ్రతకు కృషి చేస్తున్న కార్మికులకు ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, పీఎం జీవనజ్యోతి పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సఫాయి కర్మచారి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు మూడు నెలలకొకసారి అపోలో, సీఎంసీ వైద్యులతో వైద్య పరీక్షలు చేయించాలన్నారు. యూనిఫాం, గ్లౌజులు, షూలు అందించాలని ఆదేశించారు. కార్మికులు మరణిస్తే వారి పిల్లలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. సఫాయి కర్మచారి సభ్యులు చిన్నస్వామి, వరలక్ష్మి మాట్లాడుతూ కార్మికుల పిల్లలకు ప్రైవేటు, ఎయిడెడ్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో 25 శాతం ఫీజు రాయితీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్యలక్ష్మి, డ్వామా పీడీ రాజశేఖర్, ఏఎస్పీ అరీఫుల్లా పాల్గొన్నారు.

30న జాబ్‌మేళా

చిత్తూరు, జూలై 27: జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 30వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి పద్మజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ ఫైనాన్షియల్ లిమిటెడ్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, సంగీత మొబైల్స్, మాక్స్‌లైఫ్ ఇన్సూరెన్స్‌లోని పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ చేసి 18 నుంచి 35 సంవత్సరాలు వయస్సులోపు వారు బయోడేటా, సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన వారికి రూ.14 వేల నుంచి రూ.18వేల వరకు జీతభత్యాలు ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు 8121015257ను సంప్రదించాలని కోరారు.

వరసిద్ధుడి సేవలో కర్ణాటక న్యాయమూర్తి

ఐరాల(కాణిపాకం), జూలై 27: కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి డి.రామచంద్రరావు శనివారం కుటుంబ సమేతంగా కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి ఆలయ మర్యాదలతో వారిని ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో ఆశీర్వదించి, స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందించారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.


న్యాయమూర్తికి జ్ఞాపిక అందిస్తున్న ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి

వాహనాల ఢీ

ఐదుగురికి గాయాలు ● మూడు టన్నుల టమోటాలు నేలపాలు


నేలపాలైన టమోటాలు - ప్రమాదానికి కారణమైన కంటైనర్

బంగారుపాళ్యం, జూలై 27: చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలోని మొగిలి ఘాట్‌లో శనివారం సాయంత్రం నాలుగు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. మూడు టన్నుల టమోటాలు నేలపాలయ్యాయి. పలమనేరు నుంచి చిత్తూరు వైపు వెళుతున్న కంటైనర్ ముందు వెళుతున్న ఖాళీ పెట్రోల్ ట్యాంకర్‌ను ఢీకొంది. ట్యాంకర్ అడ్డం తిరిగి డివైడర్‌కు అవతలవైపు వెళుతున్న కారును ఢీకొంది. కంటైనర్ అదుపు తప్పి చితూరు వైపు వెళుతున్న టమోటా ట్రాక్టర్‌ను ఢీకొంది. ట్రాక్టర్ ట్రాలీ ఊడిపోయి మూడు టన్నుల టమోటా నేలపాలైంది. అదే దారిలో వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. కారులో వెళుతున్న ఇద్దరికి, ద్విచక్ర వాహనంలో వెళుతున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

సాక్షి పత్రికకు ఇచ్చిన ఎల్‌ఏ ప్రకటనల వివరాలు పంపండి

చిత్తూరు కలెక్టరేట్, జూలై 27: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాక్షి దిన పత్రికకు జగపతి పబ్లికేషన్స్ పేరిట ఇచ్చిన భూసేకరణ ప్రకటనల వివరాలు పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు అందాయి. 2019-20 నుంచి 2023-24 వరకు జిల్లాల్లో రెవిన్యూ డివిజన్ల వారీగా భూసేకరణ పేరిట సాక్షి దినపత్రికకు ఇచ్చిన ప్రకటనల వివరాలు పంపాలని ఆ ఉత్తర్వులో పేర్కొంది. ఈ మేరకు కలెక్టర్ పేరిట చిత్తూరు, కుప్పం, నగరి, పలమనేరు ఆర్డీవోలకు ఉత్తర్వులు వెళ్లాయి.

ఆ ఆస్తులతో పెద్దిరెడ్డికి సంబంధం లేదని నిరూపిస్తే

రాజకీయాల నుంచి తప్పుకుంటా..

బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

పుంగనూరు, జూలై 27: ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరచని 142 ఆస్తులతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధం లేని నిరూపిస్తే తన పార్టీ రద్దు చేసి, హైకోర్టులో కేసు విత్‌డ్రా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ సవాల్ విసిరారు. శనివారం ఆయన పుంగనూరులో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అఫిడవిట్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని భార్య స్వర్ణలత ఆస్తుల వివరాలు సక్రమంగా పొందపరచలేదని ఆధారాలతో తాను హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశానన్నారు. ఈ నెల 24న దానిపై విచారణ జరిగి 31 నాటికి రికార్డులు తీసుకురావాలని ఆర్వోను హైకోర్టు ఆదేశించినట్లు తెలిపారు. అక్రమాలు బయట పడతాయని పెద్దిరెడ్డి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు దగ్ధం చేయించి ఉంటారనే అనుమానాలున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూములు, ఇసుక, ఎర్ర చందనం, గనులు, కాంట్రాక్టు పనుల్లో వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అలాంటి వ్యక్తిని మాజీ సీఎం జగన్ ఉత్తముడిగా పేర్కొనడం బాధాకరమన్నారు. జగన్ కోర్టుకెళ్లి ప్రతిపక్ష హోదా కావాలని కోరడం సిగ్గు చేటన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ ఆస్తులు, వారు చేసిన పనులపై కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పెద్దిరెడ్డిపై అనర్హత వేటు పడి, ఆయన శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకునే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. సమావేశంలో బీసీవైపీ నాయకులు సీ సాంబమూర్తి, ఆర్.హరినాథరెడ్డి, ఆనంద్‌రెడ్డి, వెంకటేశ్, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ఆనందగిరిలో బ్రహ్మోత్సవ సందడి



సుబ్రమణ్య స్వామి పూజలో ఎమ్మెల్యే పులివర్తి నాని, మూషిక వాహనంపై వినాయకుడు

పాకాల, జూలై 27: పాకాల మండలం ఊట్లవారిపల్లె సమీపంలోని ఆనందగిరిపై వెలసిన వల్లీ దేవసేన సమేత కళ్యాణ సుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు శనివారం అక్కగార్ల పూజతో ప్రారంభమయ్యాయి. ఉభయదారులు ఏటుకూరి లలిత కుటుంబీకులు అక్కగార్ల పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉభయదారులు బొల్లినేని అశోక్, వి. సరితా రామచంద్ర నాయుడు కుటుంబసభ్యులు గణపతి పూజ, కంకణధారణ, పుణ్యాహవచనం, అంకురార్పణ, కలశస్థాపన హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఉభయదారులు వి.రాంబాబు నాయుడు, కోరా ప్రకాష్ నాయుడు, ఆర్.నారాయణస్వామి, మదురాచ్చారి, శ్రీనివాసపిళ్లై, సంద్ర మురళీధర్ నాయుడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మూషిక వాహనంపై వినాయకస్వామి ఊరేగింపు నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆడికృత్తిక ప్రారంభోత్సవ పూజల్లో, వాహనసేవలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్, సభ్యులు, అధికారులు పూర్ణ కుంభంతో మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యుల పేరుమీద ఎమ్మెల్యే నాని అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ, ఉభయదారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. 31వ తేది మంగళవారం ఆడికృత్తికను పురస్కరించుకొని విశేష సంఖ్యలో స్వామి వారి దర్శనానికి భక్తులు తరలి రానున్న దృష్ట్యా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పాకాలనుంచి ఊట్లవారిపల్లె ఆనందగిరి ఆలయం వరకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ ఎస్.చంద్రశేఖర్ నాయుడు, ఈవో యువరాణి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాంగోనగర్‌లో అగ్నిప్రమాదం

11 మామిడి మండీల దగ్ధం - భారీగా ఆస్తి నష్టం


దామలచెరువు మ్యాంగోనగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమవుతున్న మామిడి మండీలు

పాకాల, జూలై 27: మండలంలోని మ్యాంగోనగర్‌లో శనివారం మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో 11 మామిడి మండీలు దగ్ధమయ్యాయి. ఓ నివాస గృహం కాలిపోయింది. మధ్యాహ్నం ఓ మండీలో వ్యాపించిన మంటలు గాలి ఎక్కువగా రావడంతో వెంట వెంటనే సమీప మండీలకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో అహ్మద్ బాషా, హకీం, గిరిధర్‌రెడ్డి, భాస్కరయ్య, మల్లికార్జున, జిఎస్.మస్తాన్, హజ్మల్ బాషా, పజరుల్లా, యాసానుల్లా, ఫరీద్ బాషా, అంజాద్ బాషాలకు సంబంధించిన మండీలు కాలిపోయాయి. మండీలలో ఉంచిన వస్తువులు. మోటరు సైకిళ్లు, పీవీసీ పైపులు, ఇతర సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.25 నుండి 30 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని భావిస్తున్నారు. అగ్నిప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ డీడీఆర్ఎఫ్ రమణయ్య ఆధ్వర్యంలో చిత్తూరు, పీలేరు, తిరుపతి, పాకాల నుంచి అగ్నిమాపక వాహనాలు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. లేకుంటే మరింత భారీ నష్టం వాటిల్లేది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని మ్యాంగోనగర్‌కు వెళ్లి అగ్నిప్రమాద బాధితులను పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను విచారించాలని పోలీసులను ఆదేశించారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు.

ఉదయం చెప్పాడు... సాయంత్రం నెరవేర్చాడు

ఎమ్మెల్యే గురజాల స్పందనపై హర్షం


బోరులో పొంగుతున్న నీరు

గుడిపాల, జూలై 27: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఉదయం హామీ ఇచ్చి, సాయంత్రానికి నెరవేర్చి శభాష్ అనిపించుకున్నారు. నరహరిపేట జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేసేందుకు శనివారం ఉదయం ఎమ్మెల్యే వెళ్లారు. తాగునీటికి ఇబ్బందిగా ఉందని హెచ్‌ఎం ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సాయంత్రంలోపు బోరు వేయిస్తానని మాటిచ్చి ఆ మేరకు సమస్యను పరిష్కరించారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు పూర్తిస్థాయిలో ఫ్లోరింగ్ వేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రేపు జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక


రామకుప్పంలో మీడియా సమావేశం

రామకుప్పం, జులై 27: ఈ నెల 29వ తేదీ సోమ వారం ఉదయం 9గంటలకు రామకుప్పం బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు జరగనున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. క్రీడాకారులు 2008 ఏప్రిల్ తరువాత పుట్టిన వారై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మహేష్, ప్రెసిడెంట్ పవన్‌కుమార్, సెల్వం, లోకనాథం, జబీర్, స్వాతి, జమున, సబిత తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 6301831236 సంప్రదించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9160195583, 9703618708
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
Wanted Delivery boys For VENTURE FIRST Courier at TIRUPATI CITY. Salary : 20,000. Mob No : 99855 04732.
AJT - 3171

WANTED
తిరుపతిలోని మునిసిపల్ ఆఫీస్ వెనుక గల పాయింట్ నందు ఆటో నడుపుటకు ఆటో డ్రైవర్ కావలెను. 98494 45835.
AJT - 10675

PLOT FOR SALE
తిరుపతి జిల్లా అప్పలాయగుంట గ్రామం, ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో (1 నిమిషం వాక్) ఉత్తర ముఖం గల 120 అం. (40x108) సైట్ అమ్మబడును. కావలసినవారు సంప్ర. : 93465 77753
AJT - 187463

WANTED
శ్రీ వెంకటశివ ఫుట్‌వేర్, తీర్థకట్ట వీధి, తిరుపతి నందు పనిచేయుటకు అనుభవం గల వారికి (జీతం 12 to 15K) కొత్త వారికి (జీతం 9 to 12K) ఆసక్తిగలవారు నేరుగా సంప్రదించగలరు.
AJT - 3155

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 189290

రామేశ్వరం, అరుణాచల యాత్ర
తేది. 17-08-24 3 రో టిక్ 4999/- రామేశ్వరం, అరుణాచలం, ధనుష్కోటి, తిరునల్లారు, చిదంబరం (AC బస్సు, రూం+భోజనం). కె.వాసు, నెల్లూరు. సం.ప్ర. సెల్: 94913 40504
AJR-178340

PLOT FOR SALE
తిరుపతి దగ్గర కాయంపేట వద్ద తుడా అప్రూవల్ ఉత్తరం, పడమర ముఖం Corner ప్లాట్ అమ్మబడును. సెల్ : 97001 19024.
AJT - 3168

WANTED
Wanted Teachers for Pre-Primary and Primary (Eng, Sci. & Hin) and also Tutors. Akshara High School, TPT. Cont. : 94900 27704
AJT - 196659

REALESTATE
తిరుపతి ప్రతి ఏరియాలో మీకు ఓపెన్ ప్లాట్స్, ల్యాండ్స్ కమర్షియల్ ప్లాట్స్ కొని ఇవ్వబడును & మీ ప్లాట్స్ అమ్మించబడును తొండవాడ, చెర్లోపల్లి, మల్లంగుంట, తనపల్లి, తిరుచానూరు, రేణిగుంట ఎయిర్‌పోర్టు మంగళం : 81796 68059.
AJT - 4128

PLOT FOR SALE
తిరుపతి ద్వారకానగర్, Opp. S.V. అగ్రికల్చర్ కాలేజి వద్ద, 47x62=80 అంకణాలు (నార్త్ ఈస్ట్ కార్నర్), 47x92=120 అంకణాలు నార్త్ ఫేస్ అమ్మబడును. సెల్ : 8970333399
AJT - 4127

వాటర్ ప్రూఫింగ్
» స్లాబ్ లీకేజీలు, బాత్రూమ్ లీకేజీలు, వాటర్ ట్యాంక్ లీకేజీలు, గోడ చెమ్మలకు పగలకొట్టకుండా గ్యారెంటీగా వర్క్ చేయబడును. సంప్రదించండి. సెల్: 93465 40767.
AJB-194902

PLOTS FOR SALE
★ శ్రీశైలం హైవే అనుకొని ముచ్చెర్ల క్రాస్‌లో 3000 గజాలు DTCP 95X288 FT, 3 ప్రక్కల BT రోడ్డు E/F వ్యాపారాలకు అనుకూలం. సంప్ర : 9441922102 AJH-1145

WANTED
నగరి, పుత్తూరు,పాకాల,నెంద్రగుంట, రాజంపేట, సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో రెసిడెన్షియల్ ప్లాట్స్ మార్కెటింగ్‌కి ఏజెంట్లు కావలెను. పద్మ 9177223100, 8328210044
AJT - 3170

FLATS FOR SALE
Commercial - Commercial - Commercial
తిరుపతిలో ప్రముఖ Location బైరాగి పట్టెడలో 60 Feet రోడ్‌కు అనుకున్న Apartment నందు 1000 Sq.ft ఈస్ట్ ఫేస్ 2BHK Flat విద్యానగర్‌కు అనుకొని LS నగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న (N.W) Flats అమ్మబడును. & గమనిక : తనపల్లి-వెంకట్రామాపురం SLATE స్కూల్ - కమ్మపల్లి నందు వెంటనే ఇల్లు కట్టుకునే 100% వాస్తు గల Open Plots అమ్మబడును. 90100 22254
AJT - 3169

RHEUMATOLOGY
డా.పి. దామోదరం, MD., DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్లవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp: SBH Bank, జయనగర్, తిరుపతి. సెల్: 9391344644, 7702322499
AJT-196751

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 179848

PLOTS FOR SALE
★ బాలానగర్, IDPL క్వార్టర్స్ వెనుక, HYD 300 గజాలు W/F 45X60, LRS ఉంది Reg అవుతుంది, లోను వస్తుంది. No Slum. Ph: 9441922102 AJH-1144

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు. చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఎంబీయూలో బెలూన్ శాటిలైట్ ప్రయోగం




చంద్రగిరి, జూలై 26: తిరుపతి సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో బెలూన్ శాటిలైట్ ప్రయోగం విజయవంతమైనట్లు ఛాన్సలర్ మోహన్‌బాబు ప్రకటించారు.జాతీయ వాతావరణ పరిశోధనా ప్రయోగశాల(ఎన్ఏఆర్ఎల్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఐఐఎస్టీ) సహకారంతో ఎంబీయూ విద్యార్థులు తయారు చేసిన ఈ బెలూన్ శాటిలైట్‌ను శనివారం ఉదయం ఎంబీయూలోని పాఠశాల క్రీడామైదానంలో సినీ నటుడు, ఎంబీయూ ఛాన్సలర్ మోహన్‌బాబు చేతులమీదుగా నింగిలోకి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు కిలోల బరువుగల శాటిలైట్ 35 కిలో మీటర్ల ఎత్తులో 200 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందన్నారు.కార్బన్ డయాక్సైడ్ స్థాయి, ఓజోన్ సాంద్రతలు, ఉష్ణోగ్రత, తేమ, వాతావరణ పీడనం వంటి క్లిష్టమైన పర్యావరణ పరిమితులను ఈ శాటిలైట్ పర్యవేక్షిస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఇస్రో శాస్త్రవేత్తలైన, చంద్రయాన్ మిషన్ 3 డైరెక్టర్ డాక్టర్ వీరముత్తువేల్, అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కల్పన, ఓషన్ శాట్ 3 మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ తెన్మొయి శెల్వి, షార్ ఇస్రో గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గోపీకృష్ణ మాట్లాడుతూ ఎంబీయూ విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం శాస్త్రవేత్తలను మోహన్‌బాబు, ప్రొ ఛాన్సలర్ మంచు విష్ణు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏఆర్ఎల్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరత్నం, ఎంబీయూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ నాగరాజరామా రావు, చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ వికాస్ సింగ్, ఆర్ అండ్ డీ డీన్ ఈశ్వర్ తదితరులు పాల్గొనున్నారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

31న పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు


విలేకరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పలమనేరు, జూలై27: పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 31న నిర్వహించే స్పాట్ అడ్మిషన్లను అరులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్, అధ్యాపకులు శ్రీవిద్య కోరారు. వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ పాలిసెట్-2024 పరీక్ష రాసి అర్హత పొంది చేరని వారు, 10 వతరగతి పాసైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగలవారు సర్టిఫి కెట్లతో కళాశాలలో సంప్రదించాలని కోరారు. స్పాట్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఉపకారవేతనం ఉండదని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు చంద్రమాకులపల్లె విద్యార్థులు



పుంగనూరు రూరల్, జూలై27: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, పీడీ మురళీధర్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు తిరుపతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన జిల్లా సబ్ జూనియర్ బాలికల క్రీడా పోటీల్లో చంద్రమాకులపల్లె ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కీర్తి, పూజితలు ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు జ్యోతి, వెంకటరమణరెడ్డి, మంజునాథ్, శైలజ, రఘు, శంకర్‌రెడ్డి, సుజాత, విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

మృతుల కుటుంబాలకు టీడీపీ ఆర్థికసాయం



రామకుప్పం, జులై 27: రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీ కెంపసముద్రం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకటేష్ శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిస్వామి, మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణ, నాయకులు గంట్ల రెడ్డి, పద్మనాభరెడ్డి, సలామ్‌సాబ్, నియ్యాజ్, బాలరాజు, సుబ్రీ, మంజునాథ్, అమరనాథ్ తదితరులు నివాళులర్పించారు. పార్టీ తరపున మృతుడి కుటుంబానికి పది వేలు ఆర్థికసాయం అందించారు.

మొక్కలు నాటుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం



పుంగనూరు రూరల్, జూలై27: 'మొక్కలు నాటుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం' అని పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో కళాశాల కమిటీ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం, పూర్వ విద్యార్థుల సహకారంతో కాలేజీ ఆవరణలో సీసీరోడ్డు, కాలువలు, సైకిల్‌స్టాండ్, ప్రహరీ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కళాశాల స్థల దాత రామమూర్తి విగ్రహాన్ని కళాశాల ఆవరణలో ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తవత్సలం, రెడ్డెప్పరెడ్డి, డాక్టర్లు ప్రభాకర్, శరణ్‌కుమార్‌రెడ్డి, రమేశ్‌బాబు, సత్యనారాయణ, బాలసుబ్రహ్మణ్యం, శ్రీధర్, ప్రవీణ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి కళ్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

పుంగనూరు రూరల్, జూలై27: పుంగనూరు కోనేటి వద్ద వెలసిన కళ్యాణవెంకటరమణస్వామి ఆలయంలో ఈ నెల 30నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ మునీంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో 30న శ్రీవారికి అభిషేకం, రాత్రి అంకురార్పణ, 31న నిత్యహోమాలు, స్నపన తిరుమంజనం, పవిత్ర ప్రతిష్ఠ, 1న నిత్యహోమాలు, పవిత్ర సమర్పణ, ప్రాకారోత్సవం, 2న నిత్యహోమాలు, పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, కుంభ వాహన, మహదాశీర్వాదం, 5న అష్టలక్ష్మీ అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమార్చనలు, 16వ తేదీన వరలక్ష్మీవ్రతం, విశేషపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని కోరారు.

ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా బాబురాజేంద్ర ప్రసాద్



పుంగనూరు రూరల్, జూలై 27: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పుంగనూరు తాలూకా సంఘ అధ్యక్షుడుగా బాబురాజేంద్రప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివయ్య తెలిపారు. శనివారం పుంగనూరులో జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ఎన్నికల్లో ఎలక్షన్ ఆఫీసర్‌గా గంగాధర్ వ్యవహరించారు. అధ్యక్షుడుగా బాబురాజేంద్రప్రసాద్, కార్యదర్శిగా మధుబాల, కోశాధికారిగా అమరనాథ్, అసోసియేట్ అధ్యక్షుడిగా నాగేనాయక్, ఉపాధ్యక్షుడిగా అయేషానజీర్‌తాజ్, మనోహర్, చంద్రయ్య, వాణి, పాండురంగవిఠల్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సుధారాణి, మంజుల, హరికృష్ణ, ఉదయ్‌భాస్కర్, శివరంజనిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కార్యదర్శి రవికుమార్, శివకుమారి, దేవకుమార్, కృష్ణకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కత్తి పద్మారావు జయంతి



పలమనేరు, జూలై27 : పలమనేరులోని మానవహక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ కార్యాలయంలో కత్తి పద్మారావు 71వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా నాయకులు డీవీ మునిరత్నం, శివాడిగోవిందు మాట్లాడుతూ కత్తి పద్మారావు ఒక లెక్చరర్‌గా ఉంటూ దళితజాతి కోసం అహర్నిశలు కృషిచేశారని, ఎన్నో ఉద్యమాలు చేపట్టి, అనేకమార్లు నిర్బంధాలు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు లాంటి దళితుల ఊచకోత, కులవివక్ష, గ్రామబహిష్కరణలపై పోరాటాలు చేసిన ఘనత కత్తి పద్మా రావుకే దక్కిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు అందరూ ఐక్యతతో మెలగాలని కోరారు. చంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మణి, వినోద్‌కుమార్, సాంబశివ, సుబ్రమణ్యం, గంగిరెడ్డి, సరస్వతి, లక్ష్మమ్మ, శివన్న, శ్రీనివాసులు, వెంకటరమణ, బాబు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

బైరెడ్డిపల్లె, జూలై 27 : మండలంలోని లక్కనపల్లె, పెద్దచెల్లారగుంట జడ్పీఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం వ్యక్తిత్వ వికాసంపై వ్యక్తిత్వవికాస నిపుణులు లక్ష్మీప్రసాద్, వెంకటేశ్వర్లు, మురళీ మోహన్ అవగాహన కల్పించారు. లక్ష్యసాధనకు ప్రణాళిక, విద్యార్థులు ఆచరించాల్సిన ముఖ్యమైన అంశాల గురించి వివరించారు. హెచ్ఎంలు రామాంజనేయులు, రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2న క్యాన్సర్ ఉచిత వైద్యశిబిరం

పుంగనూరు రూరల్, జూలై 27: ఆగస్టు రెండో తేదీ పుంగనూరులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ శివ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎస్వీ ఐసీసీఏఆర్ టాటా కంపెనీ వారి సహకారంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. క్యాన్సర్ లక్షణాలను గుర్తించి చికిత్సలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి గుడివంకలో బీఆర్‌డీ ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరం

గుడుపల్లె, జులై 27: మండల పరిధిలోని గుడివంక కొండపై ఉన్న శ్రీవల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది, సోమవారాల్లో ఆలయం ఎదుట ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బీఆర్‌డీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత డాక్టర్ బీఆర్ సురేష్ బాబు తెలిపారు. కొండకు వచ్చే భక్తులకు వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని ఆయన తెలి పారు. ఈ శిబిరాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డుపై కూలిన వేప చెట్టు



పుంగనూరు రూరల్ , జూలై 26: రెండు రోజులుగా విపరీతంగా వీస్తున్న గాలుల బీభత్సానికి శనివారం పుంగనూరు- తిరుపతి మార్గంలో ఓ వేప చెట్టు నేలకూలింది. దీంతో కొంతసేపు వాహనాల రాకపోకలు స్తంభించాయి. స్థానికులు, మున్సిపల్ అధికారులు స్పందించి ఎక్స్‌వేటర్‌తో రోడ్డుకు అడ్డంగా పడిన వేపచెట్టును తొలగించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

ఘనంగా చాముండేశ్వరిదేవి జయంతి



పుంగనూరు రూరల్, జూలై26: పట్టణంలోని తూర్పుమొగసాలలో వెలసిన చాముండేశ్వరిదేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని జెట్టి కులస్తులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, హోమాలు, అర్చనలు చేసి అమ్మవారి కీర్తనలను ఆలపించారు.

పాముకాటుతో ఒకరికి అస్వస్థత

పుంగనూరు రూరల్, జూలై27: పొలంలో పనులు చేస్తున్న వ్యక్తిని పాము కాటు వేయడంతో అతడు అస్వస్థతకు గురైయ్యాడు. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం గుంతయంబాడికి చెందిన శంకర్‌రెడ్డి(35) శనివారం పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. కుటుంబసభ్యులు వెంటనే పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మొక్కలు పెంచాలి

రామకుప్పం, జులై 27: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలని టీడీపీ మం డల అధ్యక్షులు ఆనందరెడ్డి పేర్కొన్నారు. శనివారం బగళనత్తం యూపీ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజేంద్ర, హెచ్ఎం నాగరాజు, నాయకులు మునిరెడ్డి, శ్రీనాథ్, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణరెడ్డి, జయరామ్‌రెడ్డి, మంజునాథ్ నాయుడు, రాఘవేంద్ర, హనుమంతు పాల్గొన్నారు.

ద్రావిడ వర్సిటీ ఏపీఆర్‌వోగా నరేష్



గుడుపల్లె, జులై 27: ద్రావిడ విశ్వ విద్యాలయం అసిస్టెంట్ పీఆర్‌వోగా ఎస్. నరేష్‌ను నియమిస్తూ శనివారం వీసీ ఆచార్య దొరస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నియామక పత్రాన్ని పరిపాలన భవనంలో వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్‌లు నరేష్‌కు అంద జేశారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పల్లె ప్రగతే భువనమ్మ అజెండా: ఎమ్మెల్సీ కంచర్ల


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నాయకులు

కుప్పం, జులై 27: కుప్పం నియోజకవర్గంలోని దత్తత గ్రామాలే కాకుండా అన్ని పల్లెలను అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు సతీమణి భువనమ్మ లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఇతర నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేసే బాధ్యత నారా భువనేశ్వరి తీసుకొంటానని తెలిపినట్లు తెలిపారు. నియోజికర్గంలో ఏ సమస్య ఉన్నా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భువనమ్మ చెప్పారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్టు, విద్యా, వైద్యంతో పాటు మహిళలకు అన్ని విధాలుగా సహకారాలు అందిచనున్నట్టు తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. త్వరలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వైసీపీ శూన్యం చేసిన రాష్ట్రాన్ని నిలబెట్టడానికి చంద్రబాబు కష్టపడుతుంటే ఆయన మీద విమర్శలు చేస్తున్న జగన్‌ను ఏమనాలని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, ప్రతాప్, ప్రేమ్‌కుమార్, కాణిపాకం వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా సుబ్రహ్మణ్యుడి రథోత్సవం


రథాన్ని లాగుతున్న భక్తులు (ఇన్‌సెట్లో) స్వామి, అమ్మవార్లు

గుడుపల్లె, జులై 27: మండల పరిధిలోని గుడివంక కొండపై వెలసిన వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారి మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి వివిధ పుష్పాలతో స్వామిఅమ్మవార్లను అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం దేవేరుల సహా సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ మూ ర్తులను పట్టువస్త్రాలు, పూలహారాలతో అలంకరించి రథంపై అధిష్టించారు. ఆ తరువాత మంగళవాయిద్యాల నడుమ రథోత్సవాన్ని ఆలయ వీధుల్లో ఊరేగించారు. మహిళలు స్వామి అమ్మవార్లను కర్పూర హారతులు ఇచ్చి మొక్కుకున్నారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు వందలాది భక్తులు తరలిరావడంతో హరోంహర నామస్మరణతో గుడివంక కొండ మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వరంలో భక్తులకు అన్నదానం చేశారు.

కమనీయం..కల్యాణోత్సవం



సోమల, జూలై 27: సోమల బంగారు తిరుత్తణి కొండపై కొలువుదీరిన వళ్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శనివారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం కమ నీయంగా సాగింది. ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా పురోహితులచే హోమాది, అభిషేక, అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మండపంలో వళ్లిదేవసేన సుబ్రహ్మణ్యం ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి మంగళవాయిద్యాల నడుమ వేద మంత్రాలతో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం సుదర్శన హోమం, నక్షత్ర హోమం జరిపారు. సోమల పురవీధుల్లో పల్లకీ సేవ చేపట్టారు. ఇంటింటా మహిళలు కర్పూర హారతులు పట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తలు మేల్నాటి రఘుపతి పద్మావతమ్మ, సుబ్రహ్మణ్యం, మురళి, రామాంజులు, కాంతమ్మ పాల్గొన్నారు.

మారుమూల ప్రాంత వాసులకు వైద్యం అందాలి


వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న సీహెచ్ఓ మాధవి

పలమనేరు, జూలై27 : మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలందరికీ వైద్యం అందుబాటులో ఉండాలని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి పగడాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జడ్జి ఆదేశాల మేరకు పలమనేరు జండామరంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటారని తెలియజేశారు. వారికి సరైన వైద్యం అందించాల్సి ఉందన్నారు. పాతపేట యూపీహెచ్‌సీ సిహెచ్‌ఓ మాధవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. నాణ్యమైన వైద్యసేవలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్మవ్యాధుల వైద్యురాలు ఆశ, ఏఎన్ఎం క్రిష్ణవేణి, ఆశ వర్కర్ వసంత, సచివాలయ అడ్మిన్ భార్గవి, న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం

పలమనేరు, జూలై27: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఎంఈవో లీలారాణి పేర్కొ న్నారు. శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ఈనెల 22నుంచి 29 వరకు వారం రోజులపాటు రోజుకొక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో ఎకో క్లబ్‌లు ఏర్పాటు చేశారు. స్కూల్ న్యూట్రిషన్ డే నిర్వహించారు. ఎంఈవో లీలారాణి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. న్యూట్రిషన్స్‌కు సంబంధించి విద్యార్థినులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. విద్యార్థినులు పాఠశాల ఆవరణలో వేసి ధాన్యాల రంగవల్లిని చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, సీఆర్పీ హరిబాబు పాల్గొన్నారు.

మద్యం తాగాడని భర్తపై దాడిచేసిన భార్య

పుంగనూరు రూరల్, జూలై27: మద్యం తాగాడని భర్తపై భార్య దాడి చేసింది. ఈ ఘటన శనివారం చౌడేపల్లె మండలంలో జరిగింది. చౌడేపల్లె మండలం కాటిపేరికి చెందిన సురేష్(35) పెయింట్ పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. అతడు మద్యం తాగి రోజూ ఇంట్లో గొడవచేసేవాడు. భార్య సరళ పలుమార్లు మందలించింది. అయినా అతడిలో మార్పు రాలేదు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఫుల్లుగా మద్యం సేవించి ఇంటికి వెళ్లాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో సరళ అతడిపై కట్టెతో తలపై కొట్టింది. అతడి తలకు బలమైన గాయాలయ్యాయి. పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ప్రభుత్వ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎంపిక



పలమనేరు, జూలై27 : పలమనేరు తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. స్థానిక యాంటీప్లేగ్ కార్యాలయం వద్ద ఉద్యోగులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలకు దేవకుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సంఘం నూతన అధ్య క్షుడిగా కేసీ జయశంకర్, అసోసియేట్ అధ్యక్షునిగా డాక్టర్ మొహమ్మద్, సెక్రటరీగా కేవీ రమణ, జాయింట్ సెక్రటరీగా కె.రాజేష్ (సోషియల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్), కోశాధికారిగా నజీర్, ఉపాధ్యక్షులుగా కేసీ జ్యోతీష్కర్ (ట్రెజరీ డిపార్టుమెంట్), విద్యాసాగర (మెడికల్ డిపార్టుమెంట్), లాలస (యాంటీప్లేగ్ డిపార్టు మెంట్), నిజామా(సూపర్‌వైజర్ ఐసీడీఎస్), హనుమంతు (వీఆర్‌ఓ, రెవెన్యూ డిపార్టుమెంట్), కిషోర్‌కుమార్ (ఇరిగేషన్), జయప్రకాష్ (మున్సిపల్ కార్యాలయ ఆర్గనైజేషన్), మధుకుమార్ జాయింట్ సెక్రటరీలుగా రజాక్ (ఇరిగేషన్) ఉషాకుమారి, రవిచంద్రన్ (రిజిస్ట్రేషన్‌శాఖ), కె.స్వామినాథన్ (రెవెన్యూ), ఎంకె.ఇం ద్రాణి(సచివాలయశాఖ), నీరుద్దీన్ (ఉపాధ్యాయశాఖ), మహబూబ్‌బాషా (వైద్య ఆరోగ్యశాఖ)లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యవర్గం పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది.

వైభవంగా ఎల్లమ్మదేవత కొలుపు జాతర

సోమల, జూలై 27: మండలంలోని కరకమందలో నంద్యాల ఎల్లమ్మదేవత కొలుపు జాతర ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని పచ్చని తోరణాలు, విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభి షేకాలు ఘనంగా నిర్వహించారు. యువకుల కత్తి సాము విన్యాసాలతో ఆకట్టుకున్నారు. మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిని పల్లకీలో ఊరేగింపుగా తీసుకెళ్లి శాస్త్రోక్తంగా జలాభిషేకం నిర్వహించి పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆసాది వారు అమ్మవారి చరిత్రను పద్య, గద్య రూపాల్లో భక్తులకు వివరించారు. అనంతరం అమ్మవారిని ఆలయం వద్దకు తీసుకెళ్లి ప్రతిష్టించారు. రాత్రి పురవీధుల్లో అమ్మ వారిని ఊరేగించారు. గ్రామంలోని చిన్నారులు, యువ కులు సిద్ధుల వేషధారణలో సందడి చేశారు. ఉభయ దారుడు మునిరాజా భక్తులకు అన్నదానం చేశారు. వైస్ ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్ వెంకటరమణ, మాజీ సర్పంచు సదాశివయ్య, డాక్టర్ శివమూర్తి, వాసుదేవ కుమార్, నారాయణ, చంద్రమౌళి, మురళి, చెన్నమల్లయ్య, జయప్రకాశ్, సాంబశివయ్య, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలి


కల్లూరులో టీడీపీ నాయకుల నివాళి

కల్లూరు, జూలై 27: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ మైనారిటీ అధ్యక్షులు నూర్‌బాషా తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరులో శనివారం అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలాం దేశానికే ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈఎం రత్నం, అబ్బాస్, అష్రఫ్, అన్సర్‌బాషా, సుబ్రమణ్యంనాయుడు, పురుషోత్తం నాయుడు, అన్వర్‌బాషా, బారేషా, యుగంధర్, పార్థసారథి పాల్గొన్నారు.

పుంగనూరు: విద్యార్థులు అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలని పుంగనూరు ఏపీజే అబ్దుల్ కలామ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయూబ్‌ఖాన్ పిలుపునిచ్చారు. స్థానిక ఎంసీవీ డిగ్రీ కళాశాల ఆవరణలో అబ్దుల్ కలాం వర్ధంతిని ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగరాజ, తలారి శ్రీనివాసులు, రాజీ, నరసింహులు, కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.


పుంగనూరులో అబ్దుల్‌కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ట్రస్ట్ సభ్యులు

చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ



కల్లూరు, జూలై 27: చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని పాఠశాల హెచ్ఎం శ్రీవాణి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థుల తల్లిదండ్రులు చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం తల్లిదండ్రుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసిద్ధులు, రాజేంద్ర, ప్రకాష్, సైదుల్లా, వేణుగోపాల్, స్నేహమాలిని. చంద్రబాబు, ఈశ్వరయ్య, విక్టోరియ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి తల్లితో సమానం

సదుం, జూలై 27: ప్రకృతి మనందరికీ తల్లితో సమానమని సదుం గురుకులం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ప్లాంట్ ఫర్ మదర్ ఎర్త్ దినం సందర్భంగా శనివారం గురుకులంలో పుంగనూరు అటవీ శాఖ ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది మహేశ్, షాజహాన్, చిన్నయ్య, రమణ, సిద్ధయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శివకుమార్

సోమల, జూలై 27: రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండించి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ శివకుమార్ అన్నారు. శనివారం చిన్నఉప్పరపల్లెలో పొలం బడి కార్యక్రమంతో రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం వ్యవసాయ అధికారులు పంట పొలాలను సందర్శించి సూచనలు చేయాలన్నారు. పంట సాగు వివరాలను తప్పని సరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి ప్రకృతి సేద్య పద్ధతులతో సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధాకర్, వీఏఏ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

నాణ్యత లేని భోజనంపై ఆగ్రహం


భోజనాన్ని పరిశీలిస్తున్న రమేష్‌రెడ్డి

చౌడేపల్లె, జూలై27: నాణ్యత లేని భోజనం పిల్లలకు వడ్డించడంపై ఎంఈవో కేశవరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని వారు తనిఖీ చేశారు. అన్నం ముద్దగా ఉండలు, ఉండలుగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్యాస్ ఉండగా కట్టెల పొయ్యిపై ఎందుకు చేస్తున్నారని నిర్వాహకులను ప్రశ్నించారు. గ్యాస్‌పై వండాలని సూచిస్తే వారు చేయడంలేదని గట్టిగా ప్రశ్నిస్తే 'వండేది లేదు' అని బెదిరింపులకు దిగుతున్నారని హెచ్ఎం వారి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు అలాంటి నిర్వాహకులపై చర్యలు తీసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో శివప్రసాద్ కలసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. పశువైద్యాధి కారిని కలసి క్యాటిల్ షెడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

బైరెడ్డిపల్లె, జూలై 27 : బైరెడ్డిపల్లె నాలుగురోడ్ల కూడలి వద్ద ఉన్న వివాదాస్పద స్థలాన్ని శనివారం తహసీల్దార్ స్వర్ణలత, ఎఫ్ఆర్వో శివన్నతో కలసి పరిశీలించారు. ఆ స్థలంపై ప్రైవేటువ్యక్తులు, అటవీశాఖ మధ్య కొంత కాలంగా వివాదం నెలకొంది. సర్వే చేయించారు.

నేటి నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు

సదుం, జూలై 27: స్థానిక గార్గేయ నది ఒడ్డున వెలసి ఉన్న వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఐదు రోజులపాటు వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

చిత్తూరు
జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

త్వరలో అందుబాటులోకి ఆస్పత్రి భవనం

● కలెక్టర్ సుమిత్‌కుమార్

యాదమరి, జూలై 27: స్థానికంగా నిర్మిస్తున్న పీహెచ్‌సీ భవనాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ శనివారం పరిశీలించారు. రికార్డులను పరిశీలించాక డాక్టర్, సిబ్బందితో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పీహెచ్‌సీని పది రోజుల్లో ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లంబింగ్ పనులను, గదులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్‌కు టైల్స్‌ను వేయాలని, సిబ్బందికి, రోగులకు అవసరమైన టాయిలెట్లను నిర్మించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సీహెచ్‌సీకి రోజుకు వంద మంది వరకు పేషెంట్లు వస్తుంటారని, 24 గంటలు స్టాఫ్‌నర్సులు అందుబాటులో ఉంటారని, మందులకు కూడా ఎలాంటి కొరత లేదని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటప్రసాద్, డాక్టర్ సురేఖలు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న చిత్తూరు- గుడియాత్తం రోడ్డును కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు మరమ్మతులు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ ఎస్ఈ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఈఈ స్టాండ్లీ జోన్స్, డిప్యూటీ ఈఈ గోవర్ధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


డాక్టర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

విద్య, వైద్యంపై అందరికీ అవగాహన


వైద్యశిబిరంలో పాల్గొన్న జడ్జి విష్ణువర్మ

విజయపురం, జూలై 27: విద్య, వైద్యంపై అవగాహన ఉండాలని నగరి సివిల్ జడ్జి విష్ణువర్మ పేర్కొన్నారు. శనివారం ఎల్లసముద్రం ఎస్టీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పీఎం జన్మన్, జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు విద్య, వైద్యం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి సోమశేఖర్, జిల్లా ఎస్టీ సంక్షేమ శాఖ డైరెక్టర్, ఎంపీడీవో బ్రహ్మయ్య, వైద్యాధికారి విష్ణుప్రియ, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీష్, ఉపాధ్యక్షుడు ఈజీ బాబు, సర్పంచ్ శ్రీరాములు, కార్యదర్శి కానిక్య రాజ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యం, నీటి సరఫరా తీరు పరిశీలన


స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

చిత్తూరు, జూలై 27: పారిశుధ్యం, నీటిసరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలను మున్సిపల్ కమిషనర్ అరుణ తనిఖీ చేశారు. శనివారం కట్టమంచి, లాయర్స్ కాలనీ, తిరుపతి రోడ్డు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. కాలువల్లో పూడిక ఎప్పటికప్పుడు తొలగించాలని ఆమె సూచించారు. కాలువల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని యజమానులకు నోటీసులు ఇవ్వాలన్నారు. ఖాళీ స్థలాల, ఆస్తిపన్నుల వసూలుకు చర్యలు చేపట్టాలన్నారు. నీటి సరఫరా తీరుపై స్థానికులతో ఆరా తీశారు. ఎంహెచ్‌వో డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, డీఈలు వెంకటప్రసాద్, రమణ, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

వేతన బకాయిలకు గ్రీన్ అంబాసిడర్ల నిరీక్షణ

వెదురుకుప్పం, జూలై 27: చెత్త సేకరణ కేంద్రాల గ్రీన్ అంబాసిడర్లను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. వీరికి 38 నెలలుగా వేతనాలు చెల్లించలేదు. దీంతో మండలంలో 61 మంది ఆగిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 27 మంది మాత్రమే పనిచేస్తున్నారు. వీరికి పంచాయతీల నుంచి వేతనాలు చెల్లిస్తున్నారు. నిలిచిపోయిన వారికి నెలకు రూ.6వేల వంతున రూ.2,28,000 వరకూ బకాయి చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైతే బకాయిలు చెల్లిస్తామని ఈవోపీఆర్డీ పురుషోత్తం చెప్పారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా వేరుశనగ సాగు

యాదమరి, జూలై 27: పెరుమాళ్లపెంటలో శనివారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి చరిత మాట్లాడుతూ వేరుశనగ సాగులో మేలైన పంట యాజమాన్య పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. రసాయనాలు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా సాగుచేయాలన్నారు. అవసరం మేరకు కషాయాన్ని వాడాలన్నారు. పీఆర్‌పీ పార్వతి జీవామృతాన్ని రైతులకు చేసి చూపించారు. రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై పశుగ్రాసం విత్తనాలు

వెదురుకుప్పం, జూలై 27: పశుగ్రాసం విత్తనాలను రాయితీపై అందజేస్తున్నామని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రూపసుందరి తెలిపారు. మార్కెట్ ధర ప్రకారం రూ.92 ఉన్న కేజీ జొన్నలు 75 శాతం రాయితీతో రూ.23కే ఇస్తున్నామన్నారు. మొక్క జొన్నలు రాయితీతో రూ.17కే ఇస్తున్నామన్నారు. పచ్చికాపల్లం, వెదురుకుప్పం, తిరుమలయ్యపల్లె పశువైద్య కేంద్రాల్లో ఇవి అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల రైతులు ఆధార్, పట్టాదార్ పాసుపుస్తకం తీసుకుని వీటిని పొందాలని సూచించారు.

జనసేన సభ్యత్వ నమోదుకు నేడు చివరి రోజు

గుడిపాల, జూలై 27: జనసేనకు కార్యకర్తలే వెన్నెముక అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రూప్‌కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలంటే కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. జనసేన కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకునేందుకు ఆదివారం చివరి రోజని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు ధనలక్ష్మి, సుధీర్, ప్రశాంత్, శంకర్, సురేష్, సునీల్, శేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాలకు అంకురార్పణ

కార్వేటినగరం, జూలై 27: కొమరగిరిపై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆడికృత్తిక ఉత్సవాలకు వేద పండితులు అంకురార్పణ చేశారు. ఈసందర్భంగా కొండ మీదకు వచ్చే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు ఈవో కృష్ణనాయక్ తెలిపారు. స్కంద పుష్కరిణిలో తెప్పోత్సవాలను వైభవంగా నిర్వహించానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పంట దిగుబడులపై రైతులకు అవగాహన

పూతలపట్టు, జూలై 27: చిటిపిరాళ్ళ పంచాయతీ పరిధిలో రైతులకు పంట దిగుబడులపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్సీ ఏడీఏ నాగపద్మిని పంటల దిగుబడిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు, సలహాలిచ్చారు. వ్యవసాయఅధికారి మధురవాణితో పాటు సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై 8.3శాతం వడ్డీ

● డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ మహేష్

గంగాధరనెల్లూరు, జూలై 27: డీసీసీబీ బ్రాంచ్ బ్యాంకుల్లో సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై 8.3శాతం వడ్డీ ఇస్తున్నట్లు డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ మంగపట్నం మహేష్ తెలిపారు. స్థానిక బ్రాంచ్ బ్యాంక్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ సాధారణ డిపాజిట్లపై 7.8వడ్డీని అందజేస్తున్నామన్నారు. తమ బ్రాంచ్‌లో అతి తక్కువ అద్దెతో లాకర్ వసతి ఉందన్నారు. ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్, ఇతర చార్జీల భారం పూర్తిగా లేదన్నారు. బంగారం కుదువపెట్టుకుని రుణాలు అందిస్తున్నామన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల కింద రైతులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, డ్వాక్రా సంఘాలకు సకాలంలోనే రుణాలిస్తున్నామని తెలిపారు.

HAPPY PARENTS DAY
చేనేత హస్తకళా ప్రదర్శన
మరియు అమ్మకం
వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక ఆఫర్లు కలర్‌ఫుల్ ఎగ్జిబిషన్
నమ్మకమైన మా సంస్థ నుండి నమ్మకమైన ధరలు, నాణ్యమైన వస్త్రాలు
భారతదేశంలో ఎంపికైన చేనేత కళాకారులచే అద్భుత అల్లికలతో తయారైన సిల్క్స్ మరియు కాటన్ వస్త్రాలు
HANDLOOM INDIA
AASHADAM SALE
ఆంధ్రప్రదేశ్: ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి, కలంకారి మరియు ఉప్పాడ, అస్సాం: మూగా & ఎరిశిల్క్స్, బీహార్: బగల్పుర శిల్క్స్ & టస్సర్, చత్తీస్‌ఘడ్: ట్రైబల్ వర్క్స్ కోసా శిల్క్స్, గుజరాత్: బాందిని, కచ్ఛ ఎంబ్రైడరీ డ్రెస్ & శారీస్, జమ్మూ & కాశ్మీర్: ఎంబ్రైడరీ శారీలు, డ్రెస్ మెటీరియల్స్ & పాష్మిన్ శాల్, కర్ణాటక: క్రేప్ & ప్రింటెడ్ శారీలు, డ్రెస్ మెటీరియల్స్, మధ్యప్రదేశ్: చందేరి, మహేశ్వరి, రాజస్థాన్: కోటా, బాందేజ్, బ్లాక్‌ప్రింట్స్, సంగ్నరి ప్రింట్స్, డ్రెస్ మెటీరియల్స్, తెలంగాణ: గద్వాల్, నారాయణపేట & పోచంపల్లి, ఉత్తరప్రదేశ్: జమ్దాని & బనారస్ లక్నోవి డ్రెస్ మెటీరియల్స్. ✦ హరియాణ బెడ్‌కవర్లు & కుషన్ కవర్లు ✦ లక్నోవి, కుర్తీస్ & డ్రెస్ మెటీరియల్స్
పాత పట్టు ప్యూర్ జరీ చీరలు కొనబడును.
TIME: 10.30 AM TO 9:30 PM
All Debit & Credit Cards Accepted
T.T.D కళ్యాణ మండపము
అశోకపురం, కొండమిట్ట, చిత్తూరు
18th JULY to 11th AUG 2024 Only

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం

గుడిపాల, జూలై 27: బొమ్మసముద్రం వద్ద సీపీఎఫ్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో శనివారం అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. ఎస్ఐ నరేంద్రకుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా సంచరించేవాడని కొంతమంది ఆయనకు చెప్పారు. ఫ్యాక్టరీలో పనిచేసే ఉత్తరాదికి చెందినవాడా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ అటవీ ప్రాంతంలో వారం రోజుల క్రితం ఆ వ్యక్తి మృతి చెందినట్లుగా భావిస్తున్నారు.

బాలిక చికిత్సకు ఆర్థిక సాయం

చిత్తూరు రూరల్, జూలై 27: కట్టమంచి ముస్లిం వాడకు చెందిన జాఫర్, నూరీల కుమార్తె సమీరాభాను(7) బ్లడ్ యూరిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతోంది. చికిత్సకు ఒక్కో ఇంజెక్షన్‌కు రూ.18 వేలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో పేద తల్లిదండ్రులు ఆందోళన చెందారు. విషయాన్ని తెలుసుకున్న పార్థసారథినాయుడు స్పందించారు. శనివారం వారి నివాసానికి వెళ్లి బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. దాతలు ముందుకు వచ్చి బాలిక ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు. సాయం చేయదలచిన దాతలు 7780559050 నెంబరకు ఫోన్ చేయాలని సూచించారు.

దుకాణాల వేలంలో రూ.1,83 లక్షల ఆదాయం


వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

చిత్తూరు కల్చరల్, జూలై 27: స్థానిక కోదండరామాలయానికి చెందిన దుకాణాలకు శనివారం వేలం పాట నిర్వహించారు. ఆలయ ఈవో సుబ్రమణ్యం నాయుడు, అర్చకులు వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో వేలం నిర్వహంచగా 11 షాపులను పాటదారులు దక్కించుకున్నారు. ఆలయానికి రూ.1,83,000 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. మూడేళ్ల కాలపరిమితితో వేలం నిర్వహించినట్లు ఈవో తెలిపారు. పాలకమండలి మాజీ సభ్యుడు సకల వెంకటేష్ గుప్తా, రాజా, చెంగల్‌రాయలు, రెడ్డెప్ప, రవి, మురళి, సీన తదితరులు ఇందులో పాల్గొన్నారు.

వేదాంతపురంలో ఉచిత వైద్య శిబిరం

నింద్ర, జూలై 27: కొప్పేడు పంచాయితీ వేదాంతపురం ఎస్టీకాలనీలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నగరి సివిల్ జడ్జి విష్ణువర్మ హాజరయ్యారు. వర్షాకాలం కారణంగా గిరిజన కాలనీల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డయేరియా బారిన పడితే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో భవాణి, ఎస్ఐ రామచంద్ర, న్యాయవాదులు పాల్గొన్నారు.

నగరి: ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఏరియా ఆసుపత్రి సిబ్బంది సంయుక్తంగా నత్తం కండ్రిగ ఎస్టీ కాలనీలో నిర్వహించిన మెడికల్ క్యాంపును సివిల్ జడ్జి విష్ణువర్మ ప్రారంబించారు. మున్సిపల్ కమిషనర్ మంజురాథ్‌గౌడ్, బార్ ప్రెసిడెంట్ జగదీష్ న్యాయవాదులు బాబు, మహదేవన్, ఎం.బాబు, అనీఫా, రాము తదితరులు శిబిరంలో పాల్గొన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

కార్వేటినగరం, జూలై 27: కొటారవీడు పంచాయితీలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజవర్గ ఇన్‌చార్జి పొన్న యుగందర్ శనివారం ప్రారంభించారు. పార్టీని గ్రామస్థాయిలో పటిష్టం చేయడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. **పాలసముద్రం:** బలిజకండ్రిగలో శనివారం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. నమోదు కార్యక్రమంలో నాయకులు లతీష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విరాళం



చిత్తూరు, జూలై 27: తోటపాళ్యం రామకృష్ణ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలు వస్తువులను విరాళంగా అందించారు. దివంగత రామ్మోహన్ రాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ మహేష్, కుటుంబ సభ్యులు పాఠశాలకు వాటర్ డ్రమ్ముతో పాటు విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, పెన్సిళ్లు, పెన్నులను అందించారు. విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. హెడ్‌మాస్టర్ మజుల, స్థానిక నేతలుతదితరులు పాల్గొన్నారు.


డీఎంపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు శనివారం తెలుగు అక్షరాలతో అమ్మ ఆకృతిలో ప్రదర్శన నిర్వహించారు. అందరినీ ఆకట్టుకున్నారు. -కార్వేటినగరం

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి : తేజోమూర్తి



చిత్తూరు (సెంట్రల్), జూలై 27: విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు సృజనాత్మకత పెంపొందించుకోవాలని విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి పేర్కొన్నారు. స్థానిక విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ, నాంది ఫౌండేషన్-మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూం సంయుక్త ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే మౌఖిక నైపుణ్యం, భావ వ్యక్తీకరణ, సాఫ్ట్ స్కిల్స్ ప్రదర్శన నైపుణ్యం, ఉద్యోగ నిర్వహణ మొదలగు అంశాలపై పట్టు సాధించాలన్నారు. పై అంశాలపై నాంది ఫౌండేషన్-మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూం బృందం గీత, పవన్, గణేష్, శరత్, జీవన్, తపస్వీలు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



గుడిపాల, జూలై 27: ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు తయారయ్యాయని బొమ్మసముద్రం కళాశాల ప్రిన్సిపాల్ శరత్చంద్ర అన్నారు. శనివారం బొమ్మసముద్రం జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బత్తయ్య, హర్ష, రెడ్డెప్ప, శెల్వి, జ్యోతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది: గురజాల


క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్న గురజాల

గుడిపాల, జూలై 27: నిరుపేద విద్యార్థులకు సహకరించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. శనివారం నరహరిపేట జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు ఈదర ఫౌండేషన్ సమకూర్చిన క్రీడాసామగ్రిని ఆయన అందజేశారు. దీంతో పాటు పాఠశాలకు కంప్యూటర్, సైన్స్‌రికార్డు, మైక్రోస్కోప్ తదితర పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఐ మోహన్‌నాయుడు, ఎస్వీయు రిజిస్ట్రార్ భూపతి నాయుడు, బీసీ సంక్షేమ సంచాలకుడు శ్రీనివాసులు, ఎంఈవో రామ్‌నాయక్, ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల జనసేన అధ్యక్షుడు రూప్‌కుమార్, మాజీ జడ్పీటీసీ బాలాజి నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు హషీంటోని, మండల నాయకులు పాల్గొన్నారు.

మానసిక వైద్యంపై ప్రజలకు అవగాహన


మాట్లాడుతున్న మానసిక వైద్యులు

చిత్తూరు రూరల్, జూలై 27: మానసిక రోగుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని జాతీయ మానసిక వైద్య సంఘ బృంద సభ్యులు తెలిపారు. శనివారం స్థానిక మురకంబట్టులోని ఓ కళ్యాణ మండపంలో ఏపీ మానసికవైద్య-24 పేరుతో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు మాట్లాడుతూ నేడు పిల్లల నుంచి పెద్దల వరకు ఆధునిక టెక్నాలజీకి బానిసలై మానసిక సమస్యల బారిన పడుతున్నారన్నారు. మానసిక వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించడమే తమ బృంద లక్ష్యమన్నారు. సంఘ సభ్యులు వైద్యులు మూర్తి, సుధాకర్, లోకేశ్వర్‌రెడ్డి, నరసింహరావు, శరత్‌చంద్ర, సుప్రీంకోర్టు న్యాయవాది శేషాద్రినాయుడు, సదస్సు నిర్వాహకులు దినేష్, జయప్రియ, కుమార్ పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం యువతకు స్ఫూర్తి: ఎంపీ దగ్గుమళ్ల


అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద ఉపాధ్యాయుల నివాళి

చిత్తూరు సిటీ, జూలై 27: మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో నివాళులర్పించారు. కలాం వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం భారతీయులుగా మన బాధ్యత అని పేర్కొన్నారు. **వెదురుకుప్పం:** దేవళంపేటలోని సోక్రటీస్ విద్యా సంస్థలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ గుణశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం : సెబ్ ఏఎస్పీ సుబ్బరాజు

చిత్తూరు, జూలై 27: న్యాయం గెలవాలంటే చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని సెబ్ ఏఎస్పీ సుబ్బరాజు అన్నారు. చిత్తూరు స్కాన్ ఇండియా ట్రైనింగ్ సెంటర్, ప్రభుత్వ నర్సింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో డ్రగ్స్ వాడకం, మహిళలపై అన్యాయాలు, చట్టాలపై శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకునే క్రమంలో చాలామంది నేరాలకు పాల్పడుతున్నారన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరకు పంటలో తెగుళ్ల నివారణకు సూచనలు


తెగుళ్ల గురించి వివరిస్తున్న శాస్త్రవేత్తలు

నగరి, జూలై 27: చెరకు పంటలో తెగుళ్ల, పురుగులను నివారించుకోవాలని వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అజంతా, కేఆర్ ఠాగూర్, పి.నాగమణి సూచించారు. కార్వేటినగరం, నగరి, ఎస్ఆర్‌పురం, పాలసముద్రం మండలాల్లోని వివిధ గ్రామాల్లో శనివారం వారు చెరకు తోటలను పరిశీలించారు. వీసీఎఫ్ 717, సీవోసీ 13339, ఎస్16 రకాల పంటల్లో మొవ్వకుళ్లు, పసుపు ఆకు తెగుళ్లు, రసం పీల్చే పురుగులను గమనించారు. వీటి నివారణపై రైతులకు సూచనలిచ్చారు. లీటరు నీటిలో కార్బోడిజం గ్రాముగానీ, ప్రొపికెనజోల్ ఒక మి.మీ.తో పాటు మోనోక్రోటోపాస్ రెండు మిల్లీ లీటర్లు కలిపి గానీ పిచికారీ చేసుకోవాలన్నారు. విత్తన చెరకు నాటుకునే రైతులు ఎకరానికి 200 కిలోల యూరియాను మూడు సమ భాగాలు చేసుకోవాలన్నారు. 30,60,90 రోజులకు వేసుకోవాలన్నారు. చెరకు ఫ్యాక్టరీ ఏజీఎం వరదరాజులు, చంద్రయ్య, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో అన్న క్యాంటీన్ల ఏర్పాటు

గుడిపాల, జూలై 27: పేదల ఆకలి తీర్చడానికి చంద్రబాబు ప్రభుత్వం త్వరలో అన్న క్యాంటీన్లను నిర్వహించనుందని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. శనివారం మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. రామభద్రాపురం ఎద్లూరి నందకుమార్, సునీల్ బాబుల జన్మదినం సందర్భంగా అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు బాలాజీ, సుమతి, హేమాద్రి, అనిల్‌కుమార్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు

గుడిపాల, జూలై 27: విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ట్రాన్స్‌కో ఈఈ మునిచంద్ర సిబ్బందిని హెచ్చరించారు. శనివారం కొత్తపల్లి సబ్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్‌లైన్లు వేలాడుతుంటే వెంటనే సరిదిద్దాలన్నారు. విద్యుత్ బిల్లులు ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లోనే కట్టేలా చూడాలన్నారు. ట్రాన్స్‌కో ఏఈ కరీముల్లా ఖాన్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు భరణి మెట్లోత్సవం

చిత్తూరు కల్చరల్, జూలై 27: గిరింపేట వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాల్లో ఆదివారం ఉదయం ఆలయ మెట్లత్సవం నిర్వహించనున్నట్లు ఈవో సుబ్బారెడ్డి తెలిపారు. భరణి నక్షత్ర పూజలు, సోమవారం ఆడి కృత్తిక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు

పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



చిత్తూరు కల్చరల్, జూలై 27: స్థానిక గుర్రప్ప నాయుడు వీధి అంకాల పరమేశ్వరి అమ్మవారికి శనివారం మండల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కుమార్ అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. విశేష పుష్పాలంకరణలో భక్తులకు దదర్శనం కల్పించారు. భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జాబ్‌మేళాలో 84మందికి ఉద్యోగాలు


మాట్లాడుతున్న భీమనేని చిట్టిబాబు నాయుడు

పాలసముద్రం, జూలై 27: క్రమశిక్షణకు మారుపేరు అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీ యాజమాన్యమని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం రేవా రిసార్ట్‌లో నిరుద్యోగ యువతకు సంస్థ జాబ్‌మేళా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరరాజా సంస్థలో ఉద్యోగం చేయడం గౌరవప్రదమన్నారు. 84 మంది జాబ్ మేళాలో ఉద్యోగం పొందారు. సంస్థ హెచ్ఆర్ రామ్మూర్తి, ఈశ్వర్‌రావు, కుమార్, శ్రీధర్, టీడీపీ నాయకులు వాసు నాయుడు, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



మాట్లాడుతున్న డాక్టర్ విజయులురెడ్డి

కార్వేటినగరం, జూలై 27: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక, రసాయన శాస్త్ర అధ్యాయన విభాగాల ఆధ్వర్యంలో శనివారం మందస్తుగా ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులురెడ్డి మాట్లాడుతూ సహజవనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందన్నారు. అధ్యాపకులు డాక్టర్ బాల సుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ టి.హరిబాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సీఎన్.లత, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

●కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వర్షం నీటి సంరక్షణ, సాంద్రాయ నీటి వనరుల పునరుద్ధరణ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.


పిచ్చాటూరు మండలం ఒరురుపేటలో ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత గంధమనేని రమేష్ చంద్రప్రసాద్‌కు నివాళి అర్పిస్తున్న టీడీపీ స్థానిక నాయకులు

సచివాలయ ఉద్యోగులపై అజమాయిషీ డీడీవోలదే

వెదురుకుప్పం, జూలై 27: గ్రామ సచివాలయ ఉద్యోగులపై అజమాయిషీ డీడీవోలదేనని ఎంపీడీవో వరప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం ఎంపీపీ నాగరాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. నల్లవెంగనపల్లె సర్పంచ్ పుష్ప జేఎల్ఎం పనితీరుపై ప్రస్తావించగా ఎంపీడీవో స్పందిస్తూ సచివాలయ ఉద్యోగులు డీడీవో పరిధిలోనే పని చేయాలన్నారు. బొమ్మయ్యపల్లె సర్పంచ్ గోవిందయ్య ఎస్టీ కాలనీలో తనపై అకారణంగా కేసు పెట్టారన్నారు. తహసీల్దార్ జయంత్‌కుమార్ స్పందిస్తూ నిబంధనలకు లోబడే చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామన్నారు. బేషజాలకు పోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి మెలసి పని చేయాలని ఎంపీపీ కోరారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రజాప్రతినిధులకు తెలియపరచాలని జడ్పీటీసీ చలం పాళ్యం సుకుమార్ కోరారు. ఏవో హరిబాబునాయుడు,ఈవోపీఆర్డీ పురుషోత్తం, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.


మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు